క్లుప్తంగా

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు అన్నల్‌దాస్ భాను అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లను కేటీఆర్ అభివృద్ధి చేస్తే చేనేత కార్మికులు రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకం మొదలైన నుంచి ఏటా 10 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వంగ మల్లేశం గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డిమల్ల భాను, ప్రశాంత్ గౌడ్, అల్లం సాయి, కిరణ్, సతీశ్, నాగరాజు, అఫాన్, రఫిక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అనంతగిరికి నీటి విడుదల



బోయినపల్లి : మిడ్‌మానేరు నుంచి అనంతగిరి ప్రాజెక్టు ప్యాకేజీ–10కి 6,400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ఎల్లంపల్లి నుంచి వరదకాల్వ మీదుగా మిడ్‌మానేరులోకి 6,462 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో వస్తోంది. మిడ్‌మానేరు ప్రాజెక్టులో 17.15 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

డెంగీపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోనరావుపేట: మండలంలోని ఉన్నత పాఠశాలల్లో డెంగీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాఠశాలల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి గీతాంజలి

ముస్తాబాద్: విద్యార్థులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి గీతాంజలి అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వానాకాలంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర వ్యాధులబారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రూల్స్ అమలుచేసి పదోన్నతులు ఇవ్వాలి



ఎల్లారెడ్డిపేట: జెడ్పీ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారులుగా పదోన్నతి కల్పించాలని, స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ ప్రమోషన్లు పునరుద్ధరించాలని పలువురు ఉపాధ్యాయులు కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సీనియారిటీ ప్రకారం జీవో 11ను అనుసరించి బీఈడీ చేసిన ప్రాథమిక ఉపాధ్యాయులకు హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, మండల అధ్యక్షుడు బాధ గోపి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఎంపీడీవో శశికళ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ముస్కాన్‌పేట తాళ్లపల్లి నర్సక్కపేట గ్రామాలను సందర్శించారు. గాలిపెల్లిలో మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు పావని, గాలిపెల్లి గ్రామ సెక్రెటరీ అనిల్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



బోయినపల్లి: మొక్క నాటుతున్న ఏఎస్పీ చంద్రయ్య, సీఐ, సిబ్బంది



గంభీరావుపేట: మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు

- అడిషనల్ ఎస్పీ చంద్రయ్య

బోయినపల్లి: స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పేర్కొన్నారు. బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్లు, విద్యార్థులతో కలిసి గురువారం మొక్కలు నాటారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై దూలం పృథ్వీధర్ పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: సెప్టిక్‌ట్యాంకులు తప్పకుండా శుభ్రం చేయించాలని సిరిసిల్ల మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా భవన సముదాయాల్లో సెప్టిక్ ట్యాంకుల శుభ్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు పరిసరాలను శుభ్రం చేశారు. ముచ్చర్లలో డ్రైడేపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ముస్తఫానగర్‌లో పంచాయతీ అధికారులు ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు.

తంగళ్లపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మహిళా సంఘ భవనంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మండల స్పెషల్ అధికారి, సిరిసిల్ల ఆర్డీవో రమేశ్ పరిశీలించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వ్యాధులపై అవగాహన కల్పించామని ఆయన తెలిపారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిబ్బంది మొక్కలు నాటారు. ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రమదానం నిర్వహించారు. స్టేషన్ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు.

చందుర్తి : ఆశిరెడ్డిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వృక్ష విలాపం అనే వీడియోను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత ఆవిష్కరించారు. చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో నాటికల ద్వారా తీసి వీడియోను సీడీ రూపంలో ఆవిష్కరించి ప్రదర్శించారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. పోలీస్ క్వార్టర్లలో శ్రమదానం చేశారు.

రుద్రంగి: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి నటరాజ్, కార్యదర్శి రాందాస్ అన్నారు. రామకిష్టాపూర్ కాలనీలో ఒర్రెను, డ్రైనేజీని శుభ్రం చేయించారు.

పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడరూరల్: మండలంలోని ఫాజుల్‌నగర్ గ్రామం నుంచి దాదాపు 200 మంది గ్రామస్తులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో రజక, కురుమ, రెడ్డి సంఘాల నుంచి సభ్యులు పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. హన్మాజిపేటకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీలోకి ఆహ్వానించారు. కల్లెట్ల సురేశ్, నరేశ్ రాజు, అశోక్ ,రాజయ్య ఆనందం, రేఖ, గంగ, ముత్తయ్య, శశాంక్, సుధమల శారద, మామిడి ప్రమీల తదితరులున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, సంగస్వామి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్, సోయినేని కరుణాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కేకే మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే సహించం



మాట్లాడుతున్న భూత శ్రీనివాస్ గౌడ్

వీర్నపల్లి: కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శిస్తే సహించమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కేకే విమర్శించే స్థాయి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదన్నారు. నాలుగు సార్లు ఓడినా ప్రజాసేవలో ఉంటున్నారన్నారు. రాజకీయంగా విమర్శలే తప్ప వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకోబోమన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు హరిలాల్, బీసీసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాంతయ్య, పని నరసింగం, లెంకల లక్ష్మణ్, మదన్, ఉత్తమ్ అంజయ్య, లచ్చిరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌ను మూసివేశారు



సాక్షి స్పందన

వేములవాడ: వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం వద్ద మ్యాన్‌హోల్ పై పైకప్పు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై గురువారం 'సాక్షి'లో కథనం ప్రచురితం కాగా మున్సిపల్ అధికారులు మ్యాన్‌హోల్‌పై కప్పు వేశారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

వేములవాడఅర్బన్: పట్టణంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్‌లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు స్వాగతిస్తూ సంబరాలు జరిపినట్లు తెలిపారు. ఈనెల 13న ఢిల్లీ నుంచి మందకృష్ణ మాదిగ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు థామస్, తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

● **ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి**

సిరిసిల్ల: జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డీఐఈవోను రాష్ట్ర జూనియర్ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం ప్రతినిధులు సుంకపాక నాంపల్లి, కార్యదర్శి సామల వివేకానంద్, నాయకులు దోశల విజయ్‌కుమార్, రమేశ్‌బాబు, ఈ కనకయ్య, జబ్బి, గిన్నె రాజు, రాజయ్య, శ్రీనివాస్, శశిధర్, సునీత పాల్గొన్నారు.

● **జిల్లాలో చిరుజల్లులు**

సిరిసిల్ల: జిల్లావ్యాప్తంగా చిరుజల్లులు పడుతున్నాయి. వీర్నపల్లి మండలంలో గురువారం అత్యధికంగా 18.0 మి.మీ వర్షంపడగా.. రుద్రంగిలో 14.5, చందుర్తిలో 14.6, వేములవాడ రూరల్‌లో 11.8, బోయినపల్లిలో 9.4, వేములవాడలో 9.8, సిరిసిల్లలో 13.8, కోనరావుపేటలో 8.7, ఎల్లారెడ్డిపేటలో 6.6, గంభీరావుపేటలో 0.5, ముస్తాబాద్‌లో 2.2, తంగళ్లపల్లిలో 11.2, ఇల్లంతకుంటలో 7.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

● **హైదరాబాద్‌కు తరలిన న్యాయవాదులు**

సిరిసిల్ల: న్యాయవాదులపై పోలీసుల అనుచిత వ్యవహార శైలిని వ్యతిరేకిస్తూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి పట్టణంలోని న్యాయవాదులు గురువారం తరలివెళ్లారు. సుమారు 70 మందికి పైగా అడ్వకేట్లు హైకోర్టుకు వెళ్లి పలువురు ప్రముఖులను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అడ్వకేట్ల ఫోరమ్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సునీల్‌గౌడ్, సభ్యులు భుజంగరావు, కొండల్‌రెడ్డిని కలిశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిసి తగు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినట్లు పట్టణ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తంగళ్లపల్లి వెంకటి తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు గుడ్ల కిషన్, బిట్ల విష్ణు, సీనియర్ న్యాయవాదులు రవిందర్‌రావు, గోవిందు భాస్కర్, ఆవునూరి రమాకాంత్‌రావు పాల్గొన్నారు.

● **సీజనల్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు**

కోనరావుపేట: గ్రామాల్లో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ కోరారు. మామిడిపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో చేపడుతున్న అవెన్యూ ప్లాంటేషన్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, మెడికల్ క్యాంపును తనిఖీ చేశారు. తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, వైద్యాధికారి అఖిల్, కార్యదర్శి సతీశ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **బైండోవర్ వ్యక్తులకు జరిమానా**

వేములవాడరూరల్: మండలంలోని జయవరం గ్రామానికి చెందిన ముగ్గురికి అధికారులు గురువారం జరిమానా విధించారు. ఎస్సై మారుతి తెలిపిన వివరాల ప్రకారం నాగరాజు, కిరణ్ కుమార్, శ్రీనివాస్ గతేడాది బైండోవర్ చేసినట్లు తెలిపారు. భూ తగాదాల కారణంగా వారిపై కేసు నమోదు కావడంతో మండల తహసీల్దార్ వారికి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

● **పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

ఎల్లారెడ్డిపేట: పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎల్లారెడ్డిపేట మండలం మాజీ సర్పంచులు కోరారు. ఎల్లారెడ్డిపేటలో గురువారం విలేకరులతో మాట్లాడారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని డీపీవోకు విన్నవించామని, సానుకూలంగా స్పందించకుంటే మండల పరిషత్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తాజా మాజీ సర్పంచుల జేఏసీ కార్యవర్గ సభ్యులు పడిగెల రవీందర్, రాధారపు శంకర్, ముక్క శంకర్, పాశం దేవరెడ్డి, కదిరి శ్రీనివాస్, అజ్మీర తిరుపతినాయక్, తెడ్డు రాజమల్లు, కొత్తపెల్లి నరసింహులు, కోల నరసింహులు పాల్గొన్నారు.

● **ఓపెన్ స్కూల్ ప్రారంభం**

కోనరావుపేట: మండలం ధర్మారం జెడ్పీ హైస్కూల్‌లో తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ గురువారం ప్రారంభమైంది. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్టడీ సెంటర్ ఏఐ కోఆర్డినేటర్ మురళి నాయక్ మాట్లాడారు. మధ్యలో బడి మానేసిన, 14 ఏళ్లు నిండిన వారికి పదో తరగతి చదువుకునే అవకాశం కలదన్నారు. ఇంటర్ ఫెయిల్ అయిన వారు ఈ కేంద్రంలో పూర్తి చేయవచ్చన్నారు. సెలవురోజుల్లో మాత్రమే తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 8నుంచి సెప్టెంబర్ 10వ వరకు అడ్మిషన్లకు అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు ధర్మారం ఏఐ కోఆర్డినేటర్ 9491560739 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

● **జంక్షన్ పనులు ప్రారంభం**

వేములవాడ: వేములవాడ పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద అధికారులు రూ. కోటితో జంక్షన్ అభివృద్ధికి పనులను ప్రారంభించారు. అయితే శ్రావణమాసం సందర్భంగా భక్తుల రద్దీ పెరిగిన క్రమంలో ఈ పనులు కాస్త అంతరాయంగా ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు.

● **బంద్‌కు తరలిన సఫాయిలు**

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామ పంచాయతీల సఫాయిలు గురువారం జిల్లాలో చేపట్టిన సఫాయి బంద్ కార్యక్రమానికి తరలివెళ్లారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిలిచిపోయాయి. మండలసఫాయి కార్మికుల అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ జూలై 30న తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో సఫాయి బంద్ కార్యక్రమానికి తరలివెళ్తున్నట్టు తెలిపారు.

● **మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన**

తంగళ్లపల్లి: మండెపల్లి మోడల్‌స్కూల్ టీచర్లు మరోసారి భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, 010 పద్దు ద్వారా వేతనాలు మంజూరు చేయాలని కోరారు.

● **ఆలయ ఉద్యోగి బదిలీ**

ఇల్లంతకుంట: మండలంలోని అంతగిరి పోచమ్మ ఆలయ జూనియర్ అసిస్టెంట్ సత్యం బదిలీ అయ్యారని ఆయన స్థానంలో ఏ ప్రభాకర్ బాధ్యతలు తీసుకున్నారని ఆలయ ఈవో మారుతీ రావు గురువారం తెలిపారు. ఇక్కడ పనిచేసిన సత్యం సిరిసిల్లలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి బదిలీకాగా అక్కడ పనిచేసిన ప్రభాకర్ అంతగిరి ఆలయానికి బదిలీ వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట గుడి చైర్మన్ సుధాగొని బాలగౌడ్ ఉన్నారు.

● **విద్యుత్ బిల్లుల మోత**

కోనరావుపేట: మండలకేంద్రంలో సెస్ వినియోగదారులకు అధిక మొత్తంలో విద్యుత్ బిల్లులు వచ్చాయి. ప్రతినెలా రూ.500లోపు వచ్చే బిల్లు రూ.వేలకొద్ది రావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. మండలకేంద్రానికి దొంతుల మురళికి రూ.5,300 బిల్లు వేశారు. న్యాలపాక లక్ష్మీనారాయణకు రూ.7160, ఆడెపు శ్రీనివాస్‌కు రూ.11784, ఆముద విష్ణుకు రూ.17వేలు, చందనగిరి లక్ష్మీనారాయణకు రూ.13,678 బిల్లులు వేశారు. వీరితో పాటు గ్రామంలోని చాలామందికి ఇలాగే బిల్లులు వచ్చాయి. ఈ విషయమై సెస్ ఏఈ దివ్యను వివరణ కోరగా మొదటి నుంచి ఇంటి మీటర్‌గా కొనసాగుతున్న వాటిని రెండో కేటగిరీలకు మార్చినట్లు తెలిపారు. రెండో కేటగిరీగా మార్చకముందు వాడుకున్న విద్యుత్‌కు బిల్లు వేశామన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామని, బిల్లులు చెల్లించాలా, వద్దా అన్న విషయాన్ని ప్రకటిస్తామన్నారు.

● **డీఏ బకాయిలను చెల్లించాలి**

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని నారాయణపూర్, రాచర్లబొప్పాపూర్, రాచర్లగొల్లపల్లి, రాచర్లతిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాలన్నారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు. మండల అధ్యక్షుడు కృష్ణహరి, అసోసియేట్ అధ్యక్షుడు బొల్లి భగవాన్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బాబు, తిరుపతి, కార్యదర్శులు జయరాం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



లింగన్నపేట నుంచి ముచ్చర్ల గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోతోంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండగా కాగా కుక్కలు, పందులు సంచరిస్తున్నాయి. దుర్వాసనతో అటుగా వెళ్లేవారు ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. వెంటనే రోడ్డు పక్కన ఉన్న చెత్త తొలగించాలని పలువురు కోరుతున్నారు.

– తిరుపతి, లింగన్నపేట, గంభీరావుపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి



మాట్లాడుతున్న పాకాల శంకర్‌గౌడ్

సిరిసిల్లటౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ కోరారు. గురువారం నుంచి రెండ్రోజుల పాటు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనతో ముందుకెళ్లాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, కుర్ర రాకేశ్, సాయి, భరత్, శివ, రిషి, నవ్య, అక్షయ, లావణ్య పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	25	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	15	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	11	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	14	448
పార్వతీపురం స్పెషల్	16	672
పార్వతీపురం సాధారణ	21	336

– వేములవాడ

ఆగయ్యపై కాంగ్రెస్ నాయకుల మాటలు సరికాదు



తంగళ్లపల్లిలో మాట్లాడుతున్న మాట్ల మధు

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వాఖ్యాలు చేయడం సరికాదని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అందే సుభాశ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోర్‌వెల్ తిరుపతి తన పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు నర్సింహరెడ్డి, శ్రీనివాస్, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, శివరామకృష్ణ తదితరులున్నారు.

ముస్తాబాద్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామిచరణ్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి కృషిచేసిన తోట ఆగయ్యపై అసభ్యంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనమన్నారు. పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, యాదగిరి, శాడ శ్రీనివాస్, సతీష్, తాళ్ల రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ నాయకులు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లే ప్రవర్తిస్తున్నారని అధికారంలోకి వచ్చిన సంగతి మరిచి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఏ అధికార హోదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో కేకే.మహేందర్ రెడ్డి పాల్గొంటున్నాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదన్నారు. నాయకులు కొయ్యడ రమేశ్, అబ్బాడి అనిల్ రెడ్డి, సిలివేరి చిరంజీవి, గుండు ప్రేమ్‌కుమార్, అమర్ రావు, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ అమలుచేయాలి



సిరిసిల్ల టౌన్: తహసీల్దార్ షరీఫొద్దీన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్సీ మోర్చా ప్రతినిధులు

సిరిసిల్లటౌన్: ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షురాలు తుమ్మ విజయ కోరారు. సిరిసిల్ల తహశీల్దార్ షరీఫొద్దీన్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి కుటుంబానికి రూ.12లక్షలు, ఎస్సీ, ఉపకులాలు, కార్పొరేషన్లకు ఏడాదికి రూ. 750 కోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా పట్టణ అధ్యక్షుడు వంగ అనీల్‌కుమార్, ఇనుగంటి నరేష్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మాధవి, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

గంభీరావుపేట: దళితులకిచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలుచేయాలని బీజేపీ దళిత మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణకాంత్ యాదవ్, కోడె రమేశ్, దేవేందర్‌యాదవ్, మహేశ్‌యాదవ్, నర్సింలు, సర్వోత్తం తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌లో భాగంగా ఎస్సీ సామాజికవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ దివ్యజ్యోతికి వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతీ కుటుంబానికి రూ.12 లక్షలు, ఇళ్ల నిర్మాణాలకు రూ.5లక్షలు, స్వయం ఉపాధికి రూ. వెయ్యికోట్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, ఎడపల్లి పరశురాం, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాజు, బొంగాని అశోక్, మధు, ప్రశాంత్ తదితరులున్నారు.

కోనరావుపేట: ప్రభుత్వం హామీఇచ్చిన అంబేడ్కర్ అభయహస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, ఎస్సీ వసతి గృహాల పునఃప్రారంభం తదితర హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ ఉపకులాలు, మాల, మాదిగ కార్పొరేషన్లకు ఏడాదికి రూ.750 కోట్లు కేటాయించాలన్నారు. బొల్లారం తిరుపతి, మోతుకు మోహన్ తదితరులున్నారు.

విద్యార్థినులకు అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మహిళల ఆరోగ్య సమస్యలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య సమస్యలు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మీ, వారధి విద్యార్థులు పాల్గొన్నారు.